
సారథి వారి
గృహ
ప్రవేశం

# నటీనటులు

భానుమతి
—జానకి

ప్రసాద్
—సోమలింగం

సి. యస్. ఆర్
—రమణరావు

శ్రీరంజని
—లలిత

రంగస్వామి
—సుందరరావు

హేమలత
—తులశమ్మ

కుమారి ఇందిర
—చిట్టి

శివరావు
—ఆచార్యులు

మున్నగువారు

★

# నిర్మాతలు

దర్శకుడు
—ప్రసాద్

పాటలు, సంగీతం
—నళినీ కాంతరావు

ఛాయాగ్రహణ
జితిన్ బెనర్జి
శెల్వరాజ్

నిర్మాణ సంధాత
—ఎమ్. ఎస్. చౌదరి

కథ, సంభాషణలు
—టి. గోపిచంద్
బి.ఎ., బి.ఎల్.

కళ
—కళాధర్, సూరపనేని

శబ్దగ్రహణ
దిన్షా. కె. తెహరాని
విమలన్

స్టుడియో
—న్యూటోన్, మదరాసు.

వెల 0-2-6

# 'GRIHA PRAVESAM'

## SYNOPSIS

Janaki is an educated girl with modern ideas. Th plight of our country, especially the pitiable condition the Indian womanhood, drives her to the point of revolt. T see our country develop along the lines of the other civilise Nations is her cherished ambition.

One day, when Janaki is playing Badminton, Syamala, close friend of her's, comes running and tells her that Soma lingam again started his lectures and is bitterly attackin women. At this Janaki gets wild. Determined to check th pernicious propaganda, she hurries to the meeting accom panied by her girl friends.

In the meeting Somalingam is advocating our tradition spiritual culture. He maintains that the western civilisatio is the cause of our degeneration and abuses the present genera tion for its lax morals and libertine attitude towards life.

Somalingam is a man of strong convictions and prejudice He is honest and upright but ill-informed and out of dat In the meeting he goes on heaping abuse after abuse till i the end, unable to control her feelings any more, Janaki rushe to the platform. She attacks Somalingam and his theory life. She says that hatred of women leads them nowhere. Sh advocates that men and women should work together achieve equality and fraternity. "Then only" she says, "Ou country's ills will be redressed."

But nobody is in a mood to hear her words. They ra a hue and cry and throw the girls out.

The girls are roughly handled. Janaki takes this to h heart and plans vengeance. She arranges a stage performan and invites Somalingam and insults him. They part as bitt enemies.

When Janaki returns home she comes to know that h step-mother is planning to give her in marriage to her cous brother Ramana Rao. Ramana Rao is an admixture of bo the eastern and western cultures. He represents the evils



both. He is a man of very loose morals and has already enticed a girl named Lalita and is keeping her in his house with false promises of marriage. Janaki does not know all these particulars but as she does not like him, she refuses to marry him. But her step-mother is adamant. As there is no other go, Janaki, that night, leaves her house.

Accidentally she steps into the room of Somalingam. When he sees her in his room he is frightened. He asks her to quit the house instantly. She explains her position and requests him to give her a night's shelter. Somalingam agrees though reluctantly.

The presence of a woman in the room of Somalingam is detected by the wife of Acharyulu who is nursing a grievance against him. She avails this opportunity to bring him into trouble. She calls all the neighbours and shows them what the Brahmachari is doing. They are enraged at the sight and drive them out of the room.

Somalingam loses his mental equilibrium. He joins an Ashramam to find solace.

Meanwhile Janaki is ill-treated by the neighbours. They drive her out of the village hurling abuses. Some people take it into their head to throw stones at her. Wounded, and wearied, she falls down. A man passing that way picks her up and takes her to the Ashramam.

The responsibility of nursing her falls on Somalingam. Her condition melts his heart and gradually he becomes attached to her.

Janaki recovers and stays on in the Ashramam recognising Somalingam. Somalingam is also happy. But as he stays on he comes into touch with the bad side of the Ashram's life which upsets him. At this crucial moment Janaki advises him to discard his theory which is harmful to Society. He agrees to marry her and work together on modern lines for the welfare of society. But that night he gets a dream in which his 'Gurus' appear and scold him. He repents. While matters are like this, Ramana Rao, who has been frantically searching for her, arrives on the scene accompanied by Police. Janaki grows desperate and seeks the protection of Somalingam. But Somalingam refuses to help her saying "I am a Brahmachari". Janaki feels helpless. She scolds Somalingam

for his treacherous behaviour and returns home along with Ramana Rao.

In the Ashramam Somalingam is treated as a man who has spoiled the celibacy of the Ashramam—He is taken to task. He is forcibly thrown into the river running by the side of the Ashramam.

Soon after Janaki's arrival her step-mother hastens the preparations of marriage. Unable to bear the torture which her father and her little sister are undergoing on account of her, she gives her consent.

Coming to know that Ramana Rao is going to marry Janaki, Lalita breaks her heart and tries to commit suicide. Muhurtam for the marriage of Janaki and Ramana Rao, is drawing near. The preparations for the marriage are briskly going on.

What happens to Somalingam?

Is Janaki going to marry against her wishes?

What is the fate of Lalita?



— బ్రహ్మచారికి సరసమా ? —

# సారథి

వారి

# "గృహప్రవేశం"

## కథాసంగ్రహం

జానకి చదువుకున్న పిల్ల–నవీన భావాలు కలిగింది. మనదేశ దౌర్భాగ్య స్థితి అందులో ముఖ్యంగా స్త్రీలు అనుభవిస్తున్న కష్టాలూ చూచి ఆందోళన పడుతూ వుంటుంది. ఇతర దేశాలతో పాటు మనదేశం వృద్ధి చెందాలని ఆబిడ అభిలాష.

ఒకరోజు ఆమె బాడ్‌మింటన్ ఆడుతూవుండగా శ్యామల అనే స్నేహితురాలు వచ్చి, సోమలింగం మీటింగు పెట్టి ఆడవాళ్లని తిడుతున్నాడనీ, 'మనపతనానికి కారణం ఆడవాళ్లే'నని ద్వేషం రగులుస్తున్నాడనీ చెపుతుంది.

జానకికి కోపం వస్తుంది. అతని దుష్ప్రచారాన్ని ఎదుర్కోవాలనే వుద్దేశంతో తన స్నేహితురాళ్లను తీసుకొని మీటింగుకు బయలుదేరుతుంది.

సోమలింగం ఆధ్యాత్మికవాదం స్థాపించి, బ్రహ్మచర్యం నెలకొల్పి మన దేశాన్ని బాగుచెయ్యాలని బోధిస్తూవుంటాడు. పాశ్చాత్య భావాలవల్ల మనదేశం చెడిపోయిందనీ, స్త్రీలు బజారుకెక్కి మననాగరికతను ధ్వంసం చేస్తున్నారనీ చెపుతుంటాడు.

అతడు దృఢచిత్తుడు– తాను నమ్మినదాన్ని ఎన్ని కష్టాలనైనా లెక్కచెయ్యక ఆచరణలో పెట్టే ధీరచిత్తుడు. కాని పెడదారిని పోతున్నాడు.

అతనిమాటలు సహించలేక జానకి వేదిక ఎక్కి, ఉపన్యాసం మొదలు పెడుతుంది. దేశంబాగుపడాలంటే సమానత్వం సౌభ్రాతృత్వం కావాలంటుంది. స్త్రీలను ద్వేషించటం అన్యాయమని చెపుతుంది. కాని ఆమె మాటలు ఎవరూ వినరు. ఆమెనూ ఆమె స్నేహితురాళ్లనూ బయటకు గెంటివేస్తారు.

అదే సమయంలో ఆమె మారుటితల్లి తులసెమ్మ ఆమెను రమణరావు అనే అతనికిచ్చి వివాహం చెయ్యటానికి పూనుకుంటుంది.

రమణరావు వొట్టి కోతలరాయుడు. ఇంగ్లీషువాళ్ల నాగరికతను అర్థం చేసుకోకుండా వాళ్లని అనుకరించటం గొప్ప అనుకునేరకం. ఆధ్యాత్మిక వాదంలోవున్న చెడూ భౌతికవాదంలోవున్న చెడూ అతనిలో మిళితమైనైయ్. జీవితంలో ఒకనిర్ణయం లేనివాడు.

అప్పటికే లలిత అనే ఒకమ్మాయిని వివాహం చేసుకుంటానని మోసం చేసి యింట్లో పెట్టుకొని వుంటాడు. అతన్ని వివాహం చేసుకోవటం జానక్కి ఏ మాత్రం ఇష్టం లేదు. కాని, ఎన్ని విధాల ప్రయత్నించినా ఆమెకు తప్పేటట్టు కనపడదు. పినతల్లి బలవంతం ఎక్కువవుతుంది. తండ్రి తన వైరాగ్య ధోరణిలో ఆమెకు ఎక్కువ సహాయకారి కాడు. ఆమె



గత్యంతరం లేక ఒక రా
యిల్లువిడిచి వెళ్లిపోతుం
చీకటిలో ఆమెనుచూ
పొరపాటుపడి పోలీసు
వెంటపడతారు. వా
నుంచి తప్పించుకోటాని
ఆమె ఒక యింట్లో దూ
తుంది. ఆ యిల్లు సో
లింగానిది. సోమలింగ
ఆమెను చూచి భియప
తాడు. తక్షణం వెళ్లి
మ్మంటాడు. ఆమె తన ప
స్థితి చెప్పకొని ఒక
రాత్రికి ఆశ్రయం యివ్వమని కోరుతుంది. సోమలింగం జాలిపడి అంగీకరిస్తాడు

వీళ్లిద్దరూ గదిలో కలిసివుంటం సోమలింగం శిష్యుడైన ఆచార్యుల భార్య
చూస్తుంది. బ్రహ్మచర్యంవంకతో తనభర్తను తనకు కాకుండా చేశాడని అస
మండిపడుతూవుంటేమో, వెంటనేవెళ్లి యిరుగు పొరుగు వాళ్లను పిల్చుకొస్తుంది
బ్రహ్మచర్యం అని పైకి చెపుతూ ఒక యువతిని గదిలో పెట్టుకున్న సోమలిం
గాన్ని చూసేటప్పటికి వాళ్లకు భగ్గుమంటుంది. నానాతిట్లూ తిట్టి కొట్టి సోమ
లింగాన్ని బయటకు వెళ్లగొడతారు.

సోమలింగం మనస్సు వికలం అవుతుంది. మనశ్శాంతికోసం ఒకఆశ్రమంలో
చేరతాడు. జానకి ఆపరిసర ప్రాంతాల్లో తిరుగుతూ వుంటుంది; దిక్కులేదు
ఎక్కడికి వెళ్ళటానికీ వీలులేదు. ఇలా బాధలు పడుతూవుండగా కొంతమం
—ఆమెను సోమలింగం గదిలో చూచినవాళ్లు— వెంటపడి గోళ్లచేస్తారు. ఒక
కుర్రవాడు రాయి విసురుతాడు. ఆమె దెబ్బతగిలి పడివుండగా కొంతమం
చూచి ఆశ్రమానికి తీసుకువెళ్తారు.

అక్కడ సపర్యలుచేసే బాధ్యత సోమలింగం మీద పడుతుంది. ఆమెస్థి
చూస్తే అతనిమనస్సు మెత్తపడుతుంది. జబ్బు నయం అయిన తర్వాత కొన్నాళ్ల
ఆమె ఆశ్రమంలోనే వుంటుంది. ఆమె అన్యాపదేశంగా మాట్లాడి అతని
మనస్సు మార్చటానికి ప్రయత్నిస్తుంది. సోమలింగం, ఆధ్యాత్మికవాదం పేరుతో
ఆశ్రమంలో జరుగుతున్న పనులుచూచి ఆందోళన పడుతుంటాడు. ఆమె, అతని
సిద్ధాంతం ప్రస్తుత పరిస్థితుల్లో సంఘానికి అపకారం చేస్తుందని బోధిస్తుంది
అతడు వొప్పకొని ఇద్దరం కలసి పనిచేద్దాం అంటాడు. కాని ఆ రాత్రి అం



వేయులు, భీష్ముడు, గాంధి కనిపించి మందలిస్తారు. జాగ్రత్త అని బెదిరిస్తారు. అతడు తనమార్గానికి పశ్చాత్తాపపడతాడు. క్షమించమంటాడు. ఆసమయంలో పోలీసు సహాయంతో జానకిని వెతుకుతున్న రమణరావు ఆశ్రమానికి వొస్తాడు. అతన్నిచూచి జానకి తనను కాపాడమని సోమలింగాన్ని కోరుతుంది. అతడు ఒక క్షణం ఎటూ తేల్చుకోలేక పోతాడు. చివరికి ''నేను ఆధ్యాత్మిక వాదిని, బ్రహ్మచారిని'' అంటాడు. జానకి హతాశ అవుతుంది. రమణరావు ఆమెను యింటికి తీసుకువెళ్తాడు.

ఆశ్రమాన్ని పాడుచేశాడనే వుద్దేశంతో ఆశ్రమవాసులు కోపంతో వొళ్లుమరచి సోమలింగాన్నికొట్టి, కిటికీలోనుంచి క్రిందప్రవహిస్తున్న నదిలోకిత్రోసివేస్తారు.

జానకి ఇంటికిరాగానే మారుటితల్లి త్వరగా ముహూర్తం నిశ్చయంచేసి, రమణరావుకిచ్చి పెళ్లి చెయ్యవలసిందని సుందరరావుని బలవంత పెట్టటం మొదలు పెడుతుంది. రమణరావుని చేసుకోవలసిందని జానకిని హింసిస్తుంది. ఎవరిమీద కోపంవచ్చినా సొంతకూతుర్ని కొడుతుంది. ఇల్లు నరకం చేస్తుంది. ఈ బాధ చూడలేక జానకి వివాహానికి అంగీకరిస్తుంది.

జానకీ రమణరావుల వివాహం నిశ్చయం అయిందని తెలిసి లలిత గుండెలు అవిసేటట్లు ఏడ్చి, ఆత్మహత్య చేసుకోటానికి పూనుకుంటుంది. [జరుగుతుంటై.
ముహూర్తం దగ్గరకు వస్తూవుంటుంది. జానకి ఇంట్లో పెళ్లి ప్రయత్నాలు
సోమలింగం ఏమవుతాడు ?
జానకి తన సిద్ధాంతాన్ని విస్మరించి రమణరావుని వివాహం చేసుకుంటుందా?
లలిత గతి ఏమవుతుంది ?



— "SAVE ME—అంటే—నన్ను రక్షించు - తులశమ్మక్కా" —

# పాటలు

1

జానకి:—

అనగనగా ఒకరాణి
నోరులేని పసిపాపలపై ఆరాణికి ఎంతోజాలి
హాయిగనుండెను పాపలతోనే ఆటపాటలను తేలి॥అనగనగా
అంతలోన ఆరాజ్యము చేరెను
వింత రాక్షసుడు ఒకడు
పాపలు భయపడి తల్లడిల్లగా
కోపము వచ్చిన రాణీ
బాకును చేగొని దాడివెళ్లినది
మాయల రాక్షసు పైకి
లోకభయంకర రాక్షససైన్యము
భీకరముగ పోరాడి
బాకును విరిచీ పాపల రాణిని
పాపమనక తరిమినది॥

2

స్త్రీ బృందం!—

బానిసలం బానిసలం భారతనారీమణులం
పితకో పతికో సుతునకో ఆజీవితమూ విధేయతా [త్రత
యుగయుగాలకు లభింపదో యిక స్వతంత్రతా, స్వతంత్రతా, స్వత
మేలుకో మేలుకో ఓ భారతనారీ మేలుకో
బానిస బ్రతుకుల బంధనముల నిక పటపట త్రెంచి కదలుమా
పురుషులు నీమది పెంచిన చీకటి తెరలను చీల్చి తరలుమా॥మేలు

బ్రహ్మచారి:—

జెండా ఒక జెండా జై బ్రహ్మచారి జెండా
పదండి వెనుక జూడకుండ బ్రహ్మచారి అండా
పడతి మహర్షులకుగూడ పతనకారి నమ్మకండి
బ్రహ్మచర్యమే యొసంగు స్వాతంత్ర్యము స్వారాజ్యము॥జెం



బ్రహ్మచారి!—

చాలు చాలు నీ వృథాశయాలు యిక చాలు
నీ ఆధ్యాత్మిక బోధనలు బ్రహ్మచర్య సాధనలు॥ చా॥
నీ మూలముగా దేశము నిర్వీర్యమైనదోయి॥ చా॥
స్త్రీ పురుషుల నడుమ ఎందుకీ వ్యత్యాసాలు
చేయి చేయి కలిపివెయ్యి చెంగున ముందంజ వెయ్యి
చేయి చేయి కలిపివెయ్యి చెంగున ముందంజవెయ్యి —

3

జానకి:—

తమలపాకుతో నీ వాకటంటే
తలుపుచెక్కతో నే రెండంటా
విసనకర్రతో నీ వాకటంటే
వీశెరాయితో నే రెండంటా
చిటికినవ్రేలితో నీ వాకటంటే
చీపురు కట్టతో నే మూడంటా



— "వీశె రాయితో నే రెండంటా" —



4

రమణరావు:—

ధన్యుడ నైతి నహా! తులశమ్మా
జానకి యీజ్ మై క్వీన్ ఆఫ్
జానకి యికపై నా హృదయేశ్వ
ముహూర్త మెప్పుడు అక్కయ్యా
డియర్ అక్కయ్యా, డియర్ అ

5

జానకి:—

అమ్మా! అమ్మా!
నీ నయనమ్ముల ఆశాజ్యోతులు నిండుగ వెలిగినవమ్మా
నీ పెదవుల చిరునవ్వు మొలక లవె వెన్నెల చిలికినవమ్మా
నా జీవితమును నవ్యపథమ్మున నడిపేసూచన తెలిపినవమ్మా
అమ్మా అమ్మా నాసంకల్పముల నాచరించు బలమిమ్మా
ఇలవేల్పువలెను కాచి, ఆశీర్వదించు మమ్మా
ఉత్సాహ మొదవునటులు, ధైర్యమ్ము నిలుచునటులు
సంకల్ప సిద్ధి కలుగ ఆశీర్వదించు మమ్మా

6

జానకి:—

వెనుకాడె దేలనోయి—వెనుకాడె దేలనోయి
నరనారులు కలియకయే నవజీవన మెటులౌను?॥
ఇపుడా ఇపుడా ఇపుడా వ్యథాశయాలు ఈ బ్రహ్మచర్యమేల
ఉపకార మెవరికోయి— స్త్రీ ద్వేష మెందుకోయి
నరనారులు సంఘమునకు నయనద్వయమ్ము కారో॥ వెనుకాడె॥
కనవోయి కనవోయి కడుదీనసంఘమోయి
చిరదాస్య శృంఖలాల, కృశియించిపోయెనోయి॥ వెనుకాడె॥



తిన తిండిలేని తల్లి, తనపిల్ల నమ్మజూచె
కనలేని దేశమాత గర్భాన చిచ్చులేచె॥ వెనుకాడె॥
మత మనుచు కులములనుచు, ద్వేషములు పెరిగిపోయె
శాద్వల శ్యామభూమి రక్త సంసిక్తమాయె
లేలెమ్ము, లేలెమ్ము, లేలెమ్ము, వేగలెమ్ము కంకణమ్ము గైకొమ్ము
చేయి చేయి కలిపిరమ్ము లెమ్ము రారమ్ము
భువిలోన నందనమ్ము వెలయింపగ రారమ్ము
తెగత్రెంచెద మిక దేశపుదాస్యపు సంకెలలు
తొలగించెద మిక మనదారిద్ర్యకాటకాలు
రూపుమాపుదము కుల మత జాతి విభేదాలు
రారమ్మ...పావనహృదయముతో నవజీవన పథమునకు
భవ్యాశయ మహా గృహప్రవేశమునకు—



— "వెనుకాడె దేలనోయి?" —

7

సోమలింగం:—

హాలాహల మెగయునో
మధురామృతమె కురియునో
నా హృదయాంబుధిలో॥ హాలా॥
దేవతలోక మెడ
దానవు లోక మెడ
కలచి కలచి మథియింతురి దేల
నా హృదయాంబుధిలో॥ హాలా॥
ఉల్లోలములా, కల్లోలమ్ముల
ఘోషణ లాకాశము తాకె
కారునల్లనౌ చీకటిరక్కసి
బారచాచి నలుదెసలను ప్రాకె
నా హృదయాంబుధిలో॥ హాలా॥

జానకి:—

కనవోహో, కనవోహో తెరువరీ
కౌముది సెలయేరు లౌచు కౌగలించె లోకమ్ముల
హాలాహలము అంధకార మనుచు పలవరింతు వేలా
మనసులోని మాయాజాలమును గని భ్రమియింతు వేల
సుందరయావన ప్రకృతిశోభ ఆనందింపగ జాగుసేయ నేల॥క॥

8

(పద్యం)

రమణరావు:—

స్వర్గసీమను కులుకు శ్రీ దేవతవు నీవు
భూసీమ పొరలాడు పురుష పురుగును నేను
నల్లమబ్బుల కాంతి విరజిమ్ము మెరపు నీవు
ముసలాడి తలలోని తెల్ల వెంట్రుకను నేను



ప్రియా! తళుకంచు మెరయు రత్నంపు గుళిక నీవు
నేనో శ్రీ చేతి పగిలిన గాజుముక్కను
అమ్మక్క చెల్ల దే పిల్ల తెమ్మరవో ప్రియా పిల్ల నీవు
నేనో పొట్టి చవటనౌ పడుచువాణ్ణి......

9

జానకి:—

ఏమగునో - నా జీవితమిక
ఎటు పోవునో – ఈ చుక్కాని లేని నౌక? ఏ॥
ఆకసమ్మునంటు అలల తాకిడిలో ఒరగునో
ఆశల కూల్చిన తుపాను రాపిడిలో మునుగునో॥ ఏ॥
దారిచూపు వేగుచుక్క కారుమబ్బు చాటు చిక్కె
ఎటు చూచినా కటిక చీకటాయె దిక్కు తోచదాయె॥ ఏ॥
కనులుచెదరు మెరపులలో, హృదయ మదరు ఉరుములలో
జడి వానల వడిలో, పెనుసుడులలోన ఏమగునో। ఏ॥

10

రమణరావు:—

టటా......టటటటా జానకి నాదేనోయ్,
మదిలో కోరిక లీడేరాయ్
మహా నటుడనట మహా కవినట
బ్యూటిఫుల్ గర్లట జానకి బ్రైడట
పూర్వ పుణ్యమున పొందానటా॥ టటా॥
నివురును గప్పిన నిప్పువు కాదా
అక్కా తులసెమ్మక్కా
నా యీభాగ్యము నీ చలవేనట॥ టటా॥

11

బైరాగి :—

మారుతుందోయ్ ధర్మమూ!!
యుగ యుగమ్ముల లోకవర్తన
తగిన రీతిని మారుతుంటే
నీవు నేనూ సంఘ మయితే
నియమముగ ఒక సమ్మతయితే,
మారుతుందోయ్ ధర్మమూ॥
కళ్లు తెరవనినాడె బాలల
పెళ్లియని శాసించు ధర్మం,
భర్త నెరుగని బాలవిధవకు
పెళ్లితగదను క్రూరధర్మం,
మారుతుందోయ్ ధర్మమూ॥

★

R. P. Ltd., T. Nagar, Madras, 17—Q.H.Ms. 124—2-10-46—20,000

"హాలాహల మెగయునో ?




మధురామృతమె కురియునో—
నా హృదయా

...ght Reserved